విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 23, డిసెంబరు 2024 8 పేజీలు

ముక్కంటి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ఆదివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానం తరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్, మూడవ అదనపు న్యాయమూర్తి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శత జయంతి ఉత్సవాలకు

పార్టీ శ్రేణులు సన్నద్ధం కండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పీ మురళి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: ఆదివారం సాయంత్రం 5 గంటలకు తిరుపతి బైరాగి పెట్టండి సిపిఐ కార్యాలయం వద్ద నగర్ సమితి పద్మనాభం అధ్యక్షతన ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ డిసెంబర్ 26న 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు వాడవాడలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు పోరాటలకు పదును పెట్టండి స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారి కుట్రలను ఏదిరించి. సంపూర్ణ స్వాతంత్ర పోరాటం కోసం జైళ్లు జీవితాలను సైతం లెక్క చేయక పోరాడిన పోరాట స్ఫూర్తి తో ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపుని ఇచ్చారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలుపరుస్తున్నారని. ఇచ్చిన వాగ్దానాలను. హామీలను.. మేనిఫెస్టో లో పెట్టిన హామీలను అమలుపరచాలని అన్నారు-ప్రభుత్వం అమలు పరచని పక్షంలో పోరాటాలకు పదునుపెట్టండి.. హామీల అమలుకు ఆందోలనలను ప్రజలను సన్నదం చేయండి భారత కమ్యూనిస్టు పార్టీ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పెద్ద ఎత్తున పోరాడి అనేక విజయాలను సాధించిందని స్వాతంత్ర పోరాటం కోసం తెలంగాణ సాయుధ రైతుంగ సాయుధ పోరాటం నడిపిన కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26కు 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలో

2లో

పైపైనే పూతలు.. తేలిపోయిన గోతులు

- గుంతల మయంగా రహదారులు
- ఆందోళనలో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు
- చోటు చేసుకుంటున్న వరుస ప్రమాదాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: "రహదారుల్లో గుంతలమయం.. ప్రయాణికుల గుండెల్లో భయం.. తప్పదా ప్రభుత్వ చోద్యం.. ఇంకెన్నాళు మనకీ అయోమయం" ఇది ఎన్నికల అప్పుడు కూటమి నేతల కల్లబొల్లి కూతలు.. అధికారం చేపట్టాక గుంతలు రహిత రహదారులు ఏర్పాటు చేస్తామన్నా.. ఆచరణలో అమలు కావడం లేదు. ఆ మాటలు ప్రగల్భాలుగానే తేట తెల్లమవుతున్నాయి. రహదారుల్లో గోతులు పూడ్చేందుకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెరకు రూ.350 కోట్లు మంజూరు చేయగా, మరో రూ.220 కోట్లు రాష్ట్ర విపత్తుల నిధి నుంచి మంజూరు చేశారు. దీంతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు "పైపైనే పూతలు" అన్న నానుడిని సీరియస్ గా తీసుకున్నారేమో.. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కొంత కంకర, తారు మిక్స్ చేసి రోడ్డుపై పూతలు పూశారు. అవి కాస్త ఇటీవల కురిసిన వర్షాలకు తేలిపోయాయి. దీంతో వాహనదారులకు మళ్ళీ తిప్పలు తప్పడం లేదు. రహదారుల్లో ప్రయాణిస్తున్న కొద్ది వరుసగా గుంతలు కనిపిస్తుండటంతో వాటిని తప్పించేందుకు చేస్తున్న ప్రయత్నంలో వాహనలు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నాయి. ఇక ద్విచక్ర వాహనాల పరిస్థితి అయితే ఇంక అంతే సంగతి. సామాన్యుడు నుంచి సంపన్నుడి వరకు టాక్స్ లు కడుతున్నా.. ప్రభుత్వాలు మాత్రం ప్రజాపకరమైన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల్లో గోతులు పూడుస్తామని చెప్పిన మాటలు ఆర్భాటమయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. కేవలం కూటమి ప్రభుత్వానికి సానుభూతిగా ఉంటున్న కాంట్రాక్టర్లకు మేలు చేకూర్చే ప్రయత్నమేనని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. కనీస నాణ్యత ప్రమాణాలు లేకుండా రోడ్లపై గోతులకు పూతలు పూసారని విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. గడచిన ఐదేళ్లలో రోడ్లు మరమ్మతులు గాలికొదిలేస్తే.. మరమ్మతుల పేరిట పైపైనే మెరుగులు దిద్ది కూటమి నేతలకు అక్రమ మార్గాల్లో నిధులు కూడ పెట్టుకుంటున్నారని విమర్శకులు పరిపరి విధాలుగా చెబుతున్నారు. రోడ్ల మరమ్మతులు పూర్తైన తర్వాత సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి గుంతల రహిత రోడ్ల సర్టిఫికెట్లు జారీ చేస్తారని, నిరంతరం అధికారులు పర్యవేక్షణలో కొనసాగేలా ఆదేశాలిచ్చామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థల భాగస్వామ్యంతో పని చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని మాటలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో శూన్యముని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి, రహదారుల్లోని గోతులను పూడ్చేందుకు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఆ మెరకు కాంట్రాక్టర్లకు సరైన మార్గదర్శకాలతో ఆదేశాలు ఇవ్వాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

2లో

ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తిరుమల విజన్-2047 లక్ష్యం

టీటీడీ ఈవో శ్యామలారావు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తులకు మరింత నాణ్యంగా అన్న ప్రసాదాలు, వసతి, మౌలిక సదుపాయాలు గత ఆరు నెలల్లో నాణ్యమైన అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు పంపిణీ చాట్ జీపీటీ తరహాలో వాయిస్ ఆధారిత టీటీడీ చాట్ బాట్ అభివృద్ధికి ప్రయత్నం తిరుమల క్షేత్రాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తిరుమల విజన్-2047 లక్ష్యమని టీటీడీ ఈవో జె.శ్యామల రావు అన్నారు. తిరుమలలో గత ఆరు నెలల్లో జరిగిన అభివృద్ధిపై ఆయన తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆదివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత ఆరు నెలల్లో తిరుమలలో అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలియజేశారు. భక్తులకు మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన నెయ్యితో లడ్డూ ప్రసాదాల తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌డీడీబీ విరాళంగా ఇచ్చిన రూ.70 లక్షల పరికరాలతో టీటీడీ సొంతగా కల్తీ పరీక్షల ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో సాధారణ భక్తులకు పెద్దపీఠ వేస్తూ వారికి చక్కటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల, తిరుచానూరు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. క్యూలైన్ల నిర్వహణ, భక్తలు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా అదనపు ఈవో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. 45 అతిథి గృహాలకు వారి సొంత పేర్లను తొలగించి, ఆధ్యాత్మిక పేర్లు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047కు అనుగుణంగా తిరుమల విజన్-2047 కోసం ప్రతిపాదనలు ఆహ్వానించినట్లు తెలిపారు. తిరుమలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. 2019 తుడా మాస్టర్ ప్లాన్ లో భాగంగా తిరుమల జోనల్ ప్లాన్ ను తయారు చేయడం జరిగిందన్నారు. అయితే 2017 సంవత్సరం సమాచారం ఆధారంగా చేసిన ప్రతిపాదనలను ఆధునీకరించినట్లు తెలియజేశారు. దేశంలోనే ఇతర ఆలయాలకు ఆదర్శవంతంగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామన్నారు. సుమారు 18 ప్రాజెక్టులకు ప్రణాళికల కోసం చేసేందుకు 9 సంపూర్ణ నివేదికలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తిరుమల విజన్-2047 లక్ష్యాలను వివరించారు. తిరుమల విజన్-2047 లక్ష్యాలు తిరుమల నడక మార్గాల ఆధునీకరణ, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డుల నిర్మాణం, సబ్ వే ల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండులను పునర్నిర్మాణం. భక్తులకు వసతి కోసం

2లో

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ సుధారాణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ డీఎం హెచ్వో ఉన్న ప్రభావతి దేవి పాడేరుకు బదిలీ అయ్యారు. చంద్రగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓగా ఉన్న సుధారాణికి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమించింది. దీంతో ఆమె ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

పార్టీ శ్రేణులు సన్నద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి) అడుగు పెడుతున్న సందర్భంగా ఏడాది పొడవునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి పోరాటాలకు పదును పెడుతూ ఉద్యమాలను ఉధృతపరిచేందుకు ఎవతో ప్రజానీకాన్ని సన్నద్ధం చేసే పనిలో సిపిఐ పూర్తిగా నిమగ్నం అవుతుందని అందుకు ప్రజల మద్దతు కూడ కట్టే పనిలో సిపిఐ శాఖ కార్యదర్శులు అందరూ ఈ పనిలో ఉండాలి అని వాళ్ళు పిలుపునిచ్చారు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ట ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలుపరచాలని యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండేలా చర్యలు తీసుకోవాలని.స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. చిరు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ పిఎస్ సౌకర్యాలు కల్పించాలని అమ్మకు వందనం భరోసా రైతులకు వ్యవసాయ అవసరాల కోసం 20 వేల రూపాయలు ఇస్తామన్న హామీలను వెంటనే అమలు పరచాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుంది అని వారు అన్నారు ఈనెల 26వ తారీఖున అన్నమయ్య సర్కిల్ నుండి ర్యాలీగా సిపిఐ కార్యాలయం వద్ద బహిరంగ సభని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ బండి చలపతి ఉదయ్ కుమార్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు రామకృష్ణ శివ కేవైరాజా మంజుల రత్నమ్మ శీను మహేంద్ర ప్రమీల నాగభూషణం భాష ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల విజన్-2047 లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) అలిపిరి దగ్గర 40 ఎకరాల్లో బేస్ క్యాంప్ ఏర్పాటు, ఆధ్యాత్మికత ప్రతిబింబించేలా తిరుమలలో భవనాల రూపకల్పన. టీటీడీలో ఉన్న 31 మంది హిందూయేతర ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు పంపడం, లేదా వీఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు.తిరుమలలో రోడ్ల ఆక్రమణ చేస్తూ భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్న దుకాణదారులు, హాకర్ లైసెన్సుదారుల, అనధికార తట్టలపై కఠిన చర్యలు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాలు, మాడ వీధుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాల్లో అభివృద్ధికి చర్యలు. సనాతన హిందూ ధర్మ ప్రచారం, పరిరక్షణలో యువతను భాగస్వామ్యం చేసేందుకు కృషి. ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సహకారంతో యువతలో ఆధ్యాత్మికత పెంచేలా చర్యలు. ఇప్పటి వరకు చేపట్టిన హెచ్‌డీపీపీ కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి మరింత మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహణ. తిరుమలలోని ప్రైవేట్ క్యాంటీన్లలో ధరలు నియంత్రించి, పేరొందిన సంస్థలకు నిర్వహణా బాధ్యతలు అప్పగించి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు. తిరుమలలో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు, వర్షపు నీరు, మురుగు నీరు వేరు వేరుగా వెళ్లేలా డ్రెయిన్ల నిర్మాణం. సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు నిర్ణీత సమయంలో దర్శనం, వసతి అందించేలా చర్యలు. చాట్ జీపీటీ తరహాలో వాయిస్ ఆధారిత టీటీడీ చాట్ బాట్ అభివృద్ధికి ప్రయత్నం. గతంలో ఉన్న వ్యవస్థపరమైన లోపాలను అడ్డుపెట్టుకుని భక్తులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు. ఎప్పటికప్పుడు పోలీసులు, విజిలెన్స్ సహకారంతో దళారుల నియంత్రణ. టిటిడి ఆధ్వర్యంలో ఉన్న 61 ఆలయాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో గౌతమి, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల శిబిరానికి విశేష స్పందన

శిబిరం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే అమరనాద్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: అంగవైకల్యం కలిగిన వారి అందరికి వారికి అవసరమైన సహాయ పరకాలను ఉచితంగా గుర్తింపు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పలమనేరు నియోజకవర్గం శాసన సభ్యులు యన్.అమరనాద్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సంస్థ (ఎఎల్ఐఎంసిఓ) ద్వారా జిల్లాలో ఈ నెల 17 నుండి 24వ తేది వరకు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు ఉచితంగా సహాయ పరికారములు నమోదుకు ప్రత్యేక గుర్తింపు శిబిరంలో భాగంగా ఆదివారం పలమనేరు మున్సిపాలిటీ, ప్రభుత్వ బాలికల పాఠశాల నందు పలమనేరు నియోజకవర్గం పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులకు సహాయ పరికరాలు నమోదుకు గుర్తింపు శిబిరాన్ని ఆర్‌డిఓ పి.భవాని,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ,లతో కలసి ఎమ్మెల్యే యన్.అమరనాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చిత్తూరు జిల్లాలోని దివ్యాంగులు మరియు వయో వృద్ధులకు ఉచితంగా సహాయ పరికరాల పంపిణీ కొరకు జిల్లా విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం సామాజిక న్యాయ మరియు సాధికారిత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(ఎ ఎల్ ఐ ఎం సి ఓ). కాన్పూర్ సహాయ పరికరాల గుర్తింపు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల కు సహాయ పరికరాల వినియోగం తప్పనిసరి అయినవారికి, అర్హతను బట్టి ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఉపకరణములకు గుర్తించబడునని తెలిపారు. ఇక్కడికి వచ్చిన విభిన్న ప్రతిభావంతుల సమస్యలను తెలుసుకుని ప్రతి ఒక్కరికి మేలు చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పలమనేరు నియోజకవర్గం పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధు లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరం ద్వారా ఉచితంగా చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ళ చేతి కర్రలు, నాలుగు కాళ్ళ చేతి కర్రలు, వాకర్స్, చంక కర్రలు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రై సైకిల్, మూడు చక్రాల సైకిళ్ళు , రోలోటర్స్, యం.ఎస్.కిట్స్, అంధుల చేతి వాచ్, అంధుల చేతి కర్రలు, టచ్ ఫోన్, వాయిస్ ఫోన్, ఎల్ బో క్రచస్, బ్రొరైన కుష్టు వ్యాధి గ్రస్తులకు లోప్రేసి కిట్లు, డైసి ప్లేయర్, యం.యస్.ఇ.డి. కిట్స్, స్మార్ట్ కెన్ కృత్రిమ అవయములు మొదలగు వివిధ రకములైన ఉపకరణములు పంపిణీ కొరకు గుర్తించబడినవని తెలిపారు. సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ పలమనేరులో నిర్వహించిన శిబిరానికి 861 మంది హాజరు కాగా అందులో 835 మంది వివిధ రకాల పరికరాలకు అర్హులు, 25 మంది అనర్హులుగా ఉన్నారని తెలిపారు. ఈ క్యాంపులు 23 న సోమవారం కుప్పం ఆర్‌టిసిబస్ స్టాండ్ దగ్గర గల రాజ వారి పార్క్ నందు మరియు 24న మంగళవారం రామకుప్పం జెడ్‌పి హైస్కూల్ నందు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృత్తుల పరీక్షించి ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఐ ఎంసిఓ సంస్థ డాక్టర్లు, పలమనేరు నియోజకవర్గం పరిధిలోని తహశీల్దార్లు, యంపిడిఓలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో చెరగని ముద్ర ఆర్వి రమణయ్య

విశాలాంధ్ర-కోట: నిరుపేదలైన ఎస్సీ ఎస్టీల పక్షాన పోరాడి వారి హృదయాల్లో చెరగనిముద్ర వేసుకున్న ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు ఆర్వి రమణయ్య అని బీఎస్పీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు చోడవరం సుధాకర్ పేర్కొన్నారు.కోటలోని షాదీమందిర్ లో ఆదివారం ఆర్వి రమణయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేస్తు ఖాళీ సమయాలలో హరిజన గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవారని అలాగే వారిలో చైతన్యం కలిగించేందుకు అనేక ఉద్యమాలు చేపట్టా రని పేర్కొన్నారు. భూస్వాములు ఆక్రమించు కున్న భూములపై అనేక పోరాటాలు చేసి పేదలకు అప్పగించేవారన్నారు.దళిత మహాసభ, ఏడీపిఎస్, ఏ.ఎస్.పి ఎస్ సంస్థలలో పనిచేశాడని అలాగే అంబేద్కర్ ఆశయ సాధన సమితిని స్థాపించి అంబేద్కర్ ఆశయాలని గ్రామ గ్రామాన విస్తరించేలాగా చేశారన్నారు.అనంతరం పలువురు వక్తలు ఆయన చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రవికుమార్, అరవ పార్వతయ్య,మీజూరు మల్లికార్జున, అల్లం రమణయ్య, డాక్టర్ సారంగం రమేష్, భూపతి మోహన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై మెరుపు దాడులు

విశాలాంధ్ర-గుడిపాల: మండలంలోని కిల్లారిపల్లె గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వద్ద జూదదారులు పేకాడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్సై రామ్మోహన్ తమ సిబ్బంది కే కార్తీక్ రాజా ని సంఘటన స్థలానికి పంపగా సంఘటనా స్థలంలో నలుగురు జూదదారులను పట్టుకున్నారు వారిని కిల్లారి పల్లి గ్రామస్తులు గుర్తించారు, ఎస్ కుప్ప స్వామి 34, జి శివ 36, గణేష్ 65, యన్ సుదర్శన్ 36, లు మంగాతి అనే ఆటను అడుతున్నట్లు గా గుర్తించారు, వారి వద్ద నుంచి 1150/- నగదును మరియు నాలుగు సెల్ ఫోన్లను సంఘటనా స్థలంలో స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు, గత వారంలో కూడా అర్ధరాత్రిలో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది, పోలీసు వారు ఎన్నిసార్లు హెచ్చరించినా జూదదారుల్లో కనీసం భయము గాని, చట్టంపై గౌరవం గాని లేదని తెలుస్తుంది, దీనికి నిదర్శనమే ప్రభుత్వ పాఠశాలల్లో జూదం ఆడటం, వీరిని గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు, మండలంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు మా దృష్టికి వచ్చిన వెంటనే చట్టరీత్యా తగు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శిథిలావస్థలో ఇరుగుళం ఎస్సీ బాలుర వసతి గృహం

భయాందోళన చెందుతున్న వసతి గృహ విద్యార్థులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంటుంది. భవనంలోని పైకప్పు పలుచోట్ల పెచ్చులూడి పడుతోంది. పైగా భవనానికి సంబంధించిన పిల్లర్స్ సైతం పెచ్చులూడి బలహీనపడుతోంది. ఈ భవనంలో విద్యార్థుల కోసం నాలుగు పెద్ద గదులు ఉండగా, డైనింగ్ హాల్ ఒకటి, కార్యాలయానికి మరొకటి, వంటగది ఒకటి ఉన్నాయి. విద్యార్థుల నివసిస్తున్న గదుల్లో కూడా అడుగుభాగం అక్కడక్కడ కంకర లేచిపోయింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో పాటు వసతి భవనంలోని పైకప్పు, గోడలలో పలుచోట్ల బీటలు వారడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఉరుస్తోంది. దీంతోపాటు స్థానపు గదుల్లో కూడా ఏర్పాటుచేసిన తలుపులు దెబ్బతినడంతో విద్యార్థుల స్థానాలు చేయాలన్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది. కాగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర వసతి గృహ భవనాన్ని 1995 డిసెంబర్లో నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే సురాజ్ ఈ భవనాన్ని ప్రారంభించారు. అయితే భవనాన్ని నిర్మించి 30 ఏళ్లు పూర్తి కావస్తున్న ఇంతవరకు మరమ్మత్తు చేసిన పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎస్సీ బాలుర వసతి గృహ భవనం ప్రమాదకరంగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ వసతి గృహంలో 44 మంది విద్యార్థులు ఉన్నట్టు సాంఘిక సంక్షేమ అధికారులు పేర్కొన్నారు. ఇటీవల ఇరుగులంలో జరిగిన రెవెన్యూ సదస్సులోనూ వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులను వేరే భవనంలోకి మార్చాలని గ్రామస్తులు కొందరు అధికారులకు విన్నవించారు. ఇప్పటికైనా దీనిపై జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు స్పందించి వసతి గృహ భవనాన్ని మరమ్మతు చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

DOCUMENT MISSING
E.HARISHBABU, S/o E.R.Sekhar, Residing at Plot No. 105, CPR Hill Ridge, Madhura Nagar, Tirumala Bypass Road, Tirupati Urban Mandal, Tirupati District, A.P. I Have lost my Original Registered Sale Deed Documents No. 5265/2015, Dated : 11-09-2015, 1827/2015, Dated: 25-03-2015 from my residence to Leelamahal Xerox Center, if anybody found please
Contact : 9010414777

తెదేపాలో కష్టించి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది

రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుం దని దానికి నిదర్శనం మర్రెడ్డి శ్రీనివాస రెడ్డేనని ఆ పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివ కోటీశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి వ్యవసాయ మిషన్ (ఎపిఎస్ఎమ్) వైస్ చైర్మన్ గా నియమితులై 24వ తేదీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శివ కోటీశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష పార్టీగా ఉండగా అప్పటి అధికార వైఎస్ఆర్ పార్టీ జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక రాక్షస పాలనపై మర్రెడ్డి అనేక సందర్భాలలో ఎండ కడుతూ వైఎస్ఆర్సిపి పార్టీని ప్రజల పక్షాన గట్టిగా వ్యతిరేకించినట్లు పేర్కొన్నారు. మర్రెడ్డి సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, మంత్రి అచ్చం నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ లు మర్రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఉన్నత స్థానం కేటాయించటం పై ఈశ్వరవాక వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు పార్టీకి చేసిన సేవలును అధిష్ఠానం ఎప్పటికీ మరిచిపోదని తగిన గుర్తింపు ఇస్తుందనటానికి ఇదొక చక్కటి నిదర్శనం అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో చంద్రగిరి మండలం జిల్లాలోనే ప్రథమ స్థానం వచ్చేలా నాయకులు కార్యకర్తలు కృషి చేస్తుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవులపై నాయకులు నిరాశ చెందరాదని తగిన సమయంలో తగిన రీతిలో వారికి పార్టీ అధ్యక్షులు గుర్తించి సముచిత స్థానం కల్పిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

విశ్వం విద్యా సంస్థల్లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా బుధవారం జీవకోన విశ్వం హై స్కూల్ ఆట స్థలము నందు విశ్వం విద్యార్థులు మ్యాథ్స్ డే మరియు రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో లో వినూత్నంగా కూర్చొని మ్యాథ్స్ డే కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో 1729 అన్నింటి కంటే చిన్నది అని దీని రామానుజన్ సంఖ్య అంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబరు 22వ తేదీని జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా ప్రకటించింది అని, మానవ విజ్ఞానం లో అత్యంత ఉపయోగకరమైన మరియు ఆసక్తికరమైన శాస్త్రాలలో గణితశాస్త్రం ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథరెడ్డి, ఎన్.విశ్వ శ్రీ, హెచ్.ఎం. పి.సి.సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పేకాట జోరులో పడ్డ పలువురు యువకులు

లక్షలు పోగొట్టుకోవడంతో ఆందోళనలో తల్లిదండ్రులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో పలువురు యువకులు ఆన్లైన్ పేకాట జోరులో పడ్డారు. ఈ పేకాటలో లక్షలకు లక్షలు పోగొట్టుకోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ప్రధానంగా ఇటీవల ఆన్లైన్ పేకాట అధికమయ్యాయి. ఆన్లైన్ పేకాట ఆడితే లక్షలు వస్తుందని విస్తృత స్థాయిలో ప్రచారం రావడంతో యువకులు పలువురు దీని బారిన పడిపోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆన్లైన్ పేకాటలో 6 టేబుల్స్ ఆట కూడా ఒకటి.ఇందులో ఆడే పేకాటలో 6 మంది కూర్చున్న అవతలపక్షం మోసం చేసే వారు ఒకరు ఉంటారు. ఈ నేపథ్యంలో ఒకటి రెండు ఆటల్లో ఆడే వారికే అనుకూలంగానే వ్యవహరిస్తారు. డబ్బులు కూడా ఆడే వారి ఖాతాకు జమ చేస్తారు. ఇలా ఆట ఆడుతున్న వారికి దీనిపై మోజు పెరిగిన తర్వాతే అసలు విశ్వరూపం చూపుతారు. ఖాతాలోని డబ్బు ఒక్కొక్క ఆటలో కట్ చేసుకుంటూ వస్తారు. ఇలా బ్యాంకు బాలన్స్ సొమ్మంత మాయం చేస్తారు. రెండో పేకాటలో 21 కార్డులతో ఒకరినొకరు పేకాట ఆడడం మరో ఎత్తు. అయితే ఈ ఆటలో ఆడే ప్రతి ఆటకు 30 రూపాయలు కమిషన్ కట్ చేస్తూ వస్తారు. దీంతోపాటు బ్యాంకు ఖాతాలో ఐదు వందల రూపాయలతో ఈ ఆట మొదలు పెడతారు. ఈ ఆన్లైన్ పేకాటలో తొలి రెండు మూడు సార్లు ఆడేవారు గెలుపొందేటట్టు చేసి 170 రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.అనంతరం ఆడేవారిని మొగ్గలోకి దించిన తర్వాత వారి బ్యాం ఖాతాలోని సొమ్ము అంతటిని లాగేసుకుని ఖాళీ చేస్తారు.మరో ఆరుగురు టేబుల్ ఆన్లైన్ పేకాటలో పాయింట్లు లెక్కించి ఆటాడుతారు. ఇందులో ఆటఆడే వారందరూ వారి వారి ఖాతాలో 800 రూపాయలు బ్యాలెన్స్ పెట్టాలి. ఒక్కో గేమ్కు పాయింట్లు అనుసరించి ఐదు నుంచి 40 రూపాయల వరకు గెలిచే వారికి క్రెడిట్ చేస్తారు. అయితే ఇందులో కూడా మోసానికి గుర్రై బ్యాంకు బాలన్స్ అంత పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది.ఆన్లైన్ పేకాటలోని ప్రత్యేకంగా టోర్నమెంట్ కూడా కొనసాగుతోంది. దీనిపై ప్రచారం నిర్వహించి లక్షలకు లక్షలు కొల్లగొడుతున్నారు. ఈ నేపథ్యంలోనే గత మూడు నాలుగు సంవత్సరాలుగా సత్యవేడు పట్టణంలోని బీసీ కాలనీ, నేతాజీ రోడ్డు, గాంధీ రోడ్డు, దలవాయి అగ్రహారం, కోటమిట్ట తదితర ప్రాంతాల్లో యువకులు పలువురు ఆన్లైన్ పేకాట బారిన పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.పైగా ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరికి కూడా తెలియకుండా యువకులు బెట్టింగులు పెట్టి ఆన్లైన్ పేకాట వంటి ఆటలు ఆడడం వల్ల లక్షలకు లక్షలు పోగొట్టుకుంటున్నట్టు సమాచారం. ఉన్న సొమ్మంత పోగొట్టుకున్న చివరి క్షణంలో మాత్రమే వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలుస్తోంది. దీంతో తమ పిల్లలు ఆన్లైన్ పేకాట వంటి గేమ్లో సొమ్ము పోగొట్టుకోవడంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి వారికి ఏర్పడుతోంది.కొందరు తల్లిదండ్రులు దీనిపై వారి పిల్లలను ప్రశ్నించడానికి కూడా వెనుకడుగు వేసే సందర్భాలు కనిపిస్తున్నాయి. పైగా పిల్లలను మందలించిన, ప్రశ్నించిన ఏమి జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆవేదన నెలకొంటుంది. ఇప్పటికైనా దీనిపై పోలీసులు స్పందించి ఆన్లైన్ పేకాట బారిన పడి సొమ్ము పోగొట్టుకోకుండా యువకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేసి ఆన్లైన్ మోసాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వర రాజు యూనిట్ ఇంచార్జ్ రవి యాదవ్, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం కార్వేటి నగరంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రూపాయలు సభ్యత్వ నమోదును చెల్లించి నమోదు చేసుకున్నారు. మహిళలు మాట్లాడుతూ 100 రూపాయలతో ఐదు లక్షలు ప్రమాద బీమా, విద్యార్థులకు ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, శాసనసభ్యులు డాక్టర్ థామస్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 87వ బూత్ కన్వీనర్ షేక్ సంధాని, మమత, కలందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీలక్ష్మి నరసింహా చారిటబుల్ ట్రస్ట్, యువతేజం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్టి కాలనీ నిరుపేదలకు దుప్పట్లు, మహిళలకు స్వెట్టర్లును ఉచితంగా పంపిణి చేశారు. ఆదివారం శ్రీలక్ష్మి నరసింహా చారిటబుల్ ట్రస్ట్, యువతేజం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం, పోతుమానుగుంటలోని ఎస్టి కాలనీ నిరుపేదలకు దుప్పట్లు, మహిళలకు,స్వెటర్లను, చిన్నపిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాలోట్రస్ట్ అధ్యక్షులు సైదమ్మ, పద్మజ, యువతేజం, ట్రస్ట్ కరిముల్లా, ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, రోహిత్, సంపత్, ఆశ వర్కర్, ప్రజలు పాల్గొన్నారు.

వికృత మాల ప్రభుత్వ గృహాల అభివృద్ధి కమిటీ కార్యాలయం ప్రారంభం

అధికారుల సహకారంతో కమిటీచే అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం వికృతమాల పంచాయితీలో ప్రభుత్వం నిర్మించిన గృహ సముదాయాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ కార్యాలయాన్ని నాయకులు ప్రారంభించారు. నీలాద్రి వర్క్ కమిటీ చైర్మన్ కే హేమాక్షి, ఏఐటియుసి ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పి.మురళీలు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం గృహాలను లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని, అయితే అభివృద్ధి పనులు చేపట్టక ముళ్ళ పొదల్లో సైడ్ కాలవల నిర్మాణం లేక, వీధిలైట్లు వెలగక కొంతమంది ఆకతాయిల అసంఘిక కార్యక్రమాలతో నివాసముంటున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న తరుణంలో ఇక్కడ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కాలనీ అభివృద్ధి ఏకైక అజెండాగా పనులు చేపట్టడం జరుగుతుందని, దీనికి సహకరించిన నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, కె.రాధాకృష్ణలు మాట్లాడుతూ గతంలో కూడా చాలామంది అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందని, కాలనీలో నివాసమున్న ప్రజలందరూ కలిసి అభివృద్ధి కమిటీని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం, అభివృద్ధి కమిటీ నిరంతరం అధికారులను స్థానిక నాయకులను కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ తిరుపతి మున్సిపల్ కమిషనర్ జిల్లా పంచాయతీ అధికారి ఎంపీడీవోలను నిరంతరం కలిసి పనులు చేపట్టాలని పదే పదే కలవడంతో అధికారులు చొరవతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వారు తెలిపారు. గౌరవ అధ్యక్షులు వైయస్ మనీ, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిహెచ్ శివయ్యలు మాట్లాడుతూ కాలనీ ప్రజల ఐక్యత, అధికారుల సహకారం మరువలేనిదని, ఇంకా ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కమ్యూనిటీ హాలును అందుబాటులోకి తేవడం, అలాగే రేషన్ షాపును ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడీ సెంటర్ ను ఒక బీహెచ్ఈని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వెంటనే ఉందని, దానికోసం వెంటనే దశలవాది ఆందోళన పోరాటాలు అధికారులను కలవడం స్థానిక శాసనసభ్యుల సహాయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.నారాయణస్వామి, ఎస్.గోవర్ధన్, ఆర్.సత్యనారాయణ, జి.రాజగోపాల్ రెడ్డి, టి.శ్రీనివాసులు రెడ్డి, ఏ.వరప్రసాద్, జి పుష్పరాజు, టి.బాబు, తిరుపతి గీత, పి.రాధా, ఎస్.రేష్మ, చిన్న పాపమ్మ, జ్యోతి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

జీసస్ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు ప్రజలపై జీసస్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆకాంక్షించారు. ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే ఆదివారం నగరంలోని కొంగారెడ్డిపల్లి బిటి చర్చ్, చర్చి వీధిలోని టౌన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్నారు. మత పెద్దలు, స్థానిక క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే... క్రైస్తవ సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ ఆశీర్వాద ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. సేవ చేయాలనే మనస్తత్వం ఎక్కువగా క్రైస్తవుల్లో కనిపిస్తుందని, ఇదే భావంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. చర్చల్లోని ఫాదర్ లకు గౌరవ వేతనాన్ని పెంచడంపై క్రిస్మస్ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో నగర మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పొరేటర్ అశోక్, పలువురు మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో ఊరందూరు విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వారు 'వినియోదారుల సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు... వాటి వినియోగం' అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వై.జాహ్నవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి, ఉపాధ్యాయులు కూనాటి సురేష్, రమేష్ బాబు, శాంతి, రజియా, సుమతి, మురళి, శ్రీనివాసులు, మల్లికార్జున అభినందించారు.

జనసేన లోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు నియోజక వర్గం, పుంగనూరు రూరల్ మండలం భీమగానిపల్లి పంచాయతీలో దాదాపుగా 200 పైగా కార్యకర్తలు ఇతర పార్టీ ల నుంచి నియోజక వర్గ జనసేనా నాయకులు వేణు గోపాల్ రెడ్డి సమక్షం లో జనసేనా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన పుంగనూరు రూరల్ మండలం లోనే భీమగాని పల్లికి జనసేనా పార్టీ తరపున ప్రత్యేక స్థానం ఉందని వారు ఎప్పుడూ జనసేనా పార్టీ పక్షాన నిలుస్తున్నారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, విరుపాక్ష, చిన్నా రాయల్, నరేంద్ర రెడ్డి, పగడాల రమణ, నరేష్ రాయల్, చైతన్య రాయల్, జనార్ధన్, భాస్కర, కోదండ, హరిప్రసాద్, వెంకట రమణ రెడ్డి, శంకర్ రెడ్డి, రేవంత్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి సునీల్ రెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని మద్దల కుంట గ్రామానికి చెందిన చిన్న పురుషోత్తం ఇటీవల బైక్ యాక్సిడెంట్ చెంది తీవ్ర గాయాలతో బెంగు ళూరులోని వైదేహి హాస్పి టల్ నందు చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసు కున్న తెలుగుదేశం యువ నాయకుడు సునీల్ రెడ్డి ఆదివారం వైదేహి హాస్పిటల్కు వెళ్లి చిన్నాను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలు నగదును అందించారు. అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మనోధైర్యంగా ఉండాలని ఇంకా ఏవైనా అవసరం ఉంటే తాను ముందు ఉంటానని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపాడు.

హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులుగా కామి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన కామి వెంకటేశ్వర్లును నియమిస్తూ సంస్థ నిర్వాహకులు నియమాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి సమస్య లపై స్పందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ క్లబ్ నందు ఆయనకు అనుచరులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

శ్రీ గాయత్రి స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాసరామానుజన్ జయంతి మ్యాథ్స్ డే సందర్భంగా శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మ్యాథ్స్ ఎక్స్‌పో నిర్వహించ డమైనది. విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తి కలిగించడం, పరిశోధనలు వైపు ప్రోత్స హించడమే లక్ష్యంగా శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యజమాన్యం మ్యాథ్స్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమని నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్ మ్యాథ్స్ హెచ్.వో.డి డాక్టర్ కళ్యాణ్ కుమార్ కొనియాడారు. అనంతరం మ్యాథ్స్ సీనియర్ ఉపాధ్యాయులు అయిన గురుగుహ, సాయి సురేష్ బాబు, కోదండరామ్ ను మ్యాథ్స్ డే సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు 100 పైగా గణిత నమూనాలు ప్రదర్శించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు రఫీ, ధన శ్రీ, మరియు అకడమిక్ అడ్వైజర్ శ్రీహరిబాబు, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ సోనియా, ఉపాధ్యాయులు మస్తాన్, సుప్రజ, హరిత, యామిని, సుప్రియ, వీర రాఘవయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పాత బస్టాండు వద్ద వెలసి ఉన్న మహబూబ్ సుబహాని ఖాదర్ వలీ జండా మాను వద్ద గ్రంధోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంధోత్స వం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులుగా గరికపాటి రమేష్ బాబు విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చోటా బాయ్, నజీర్ బాయ్ సుబ్రహ్మణ్యం, బాబు మేస్త్రి, భాష, జయరామయ్య, శీను, సుబ్రహ్మణ్యం, జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి పూజలు... తగ్గేదేలే..!

మళ్లీ మొదలైన రాహు -కేతు 'దీపాలు'... ఆగని వ్యాపారుల ఆగడాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వ్యాపారుల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయి. ఆరు బయట నిద్రపోతున్న భక్తులను అర్ధరాత్రి తర్వాత లేపి రాహు-కేతు దీపాలు పెట్టిస్తున్నారు. పసుపు దారాలను బలవంతంగా అంటగడుతున్నారు. భక్తుల నుంచి రూ. 200 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు నిలువునా మోసపోతున్నారు. నాలుగు నెలల క్రితం వ్యాపారులు శివయ్య గోపురం వద్ద షెడ్లలో నిద్రపోయే భక్తులను అర్ధరాత్రి తర్వాత రెండు గంటలకు లేపి స్నానం చేయకుండా దీపాలు పెడితే రాహు- కేతు దోషాలు పోతాయని నమ్మబలికి దీపాలు, పసుపు దారాలను అంటగట్టేవారు. దీనిపై దేవస్థానం అధికారులకు సమాచారం రావడంతో సుమారు 20 రోజులకు పైగా రాత్రి పూట హోం గార్డులు, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేశారు. దీంతో వ్యాపారులు గప్ చిప్ అయిపోయారు. గత వారం రోజులుగా వ్యాపారుల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఆలయం చుట్టుపక్కల నిద్రపోయే భక్తులను లేపి కల్తీ నెయ్యి దీపాలు, పసుపు దారాలను బలవంతంగా చేతుల్లో పెట్టి రూ.200 వసూలు చేసి మోసగిస్తున్నారు. ఇక్కడ పూజా విధానాలు తెలియని భక్తులు వ్యాపారుల ఆగడాలతో మోసపోతున్నారు. ఆలయంలో జరిగే రాహు- కేతు పూజల ద్వారా శాంతి జరుగుతుందని భావిస్తున్న భక్తులు వ్యాపారుల రూపంలో ఉన్న రాహు- కేతులతో మోసపోతున్నారు. వ్యాపారులకు కొందరు అండగా ఉన్నారనే ప్రచారం కూడా ఉంది. దేవస్థానం అధికారులు స్పందించి ఆరు బయట నిద్రపోయే భక్తులకు భద్రత కల్పించడంతోపాటు వ్యాపారుల ఆగడాలను శాశ్వతంగా అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఉంటూ పార్లమెంట్ లోనే అంబేద్కర్ పట్ల కేంద్ర మంత్రి అవహేళనగా మాట్లాడడం దారుణమన్నారు. ఇది యావత్తు దేశ ప్రజలకే అవమానకరం అన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని మహాశక్తిని చెప్పారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన టిడిపి జనసేన పార్టీ లు మౌనంగా ఉండడం విచారకరమన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు జరిగిన బిజెపి పెద్దలు స్పందించకపోవడం దారుణమన్నారు . ఈ విషయంగా బిజెపికి మద్దతు ఇస్తున్న టిడిపి జనసేన పార్టీలు తమ మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాకులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు త్వరలోనే పల్లె పల్లెకు కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విలేఖల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శివశంకర్, రమేష్, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో ఎన్డీయే కూటమిని గద్దెదించడమే లక్ష్యం

అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు తెలిపారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి సొంత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. పార్లమెంటులో అంబేద్కర్ పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యాలను ఖండించారు. ఎక్కడ చూసినా కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధానాలను బీజేపీ అనుసరిస్తోందని దుయ్యబట్టారు. ఫలితంగా ప్రశాంత భారతదేశంలో అశాంతి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేయకపోవడాన్ని తప్పుబట్టారు. కర్నాటక, తెలంగాణాలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఇక్కడ మాత్రం ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ తోపాటు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం అవుతోందన్నారు. ఆ మేరకు తిరుపతి జిల్లాలో కూడా పార్టీ రోజు రోజుకు బలపడుతోందని చెప్పారు. ఆ దిశగా క్యాడర్ ను సమాయత్తం చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బీజేపీ తీసుకొచ్చిన జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి, ఆంటోని, పవన్, పీఎంరాధా, డీవీసాగర్, గుణశేఖర్, ప్రభ, నవీన్, చందు, ప్రభాస్, అరుణ్, రాజశేఖర్, తేజ తదితరులు పాల్గొన్నారు. రేణిగుంట కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ బోస్‌కాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాహుల్ బోస్ ను నియమించారు. ఆ మేరకు ఆదివారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను జిల్లా పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు అందించారు. ఈ సందర్భంగా రాహుల్ బోస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రేణిగుంట మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

వన్నియ కుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎంఆర్ పల్లి యూత్ హాస్టల్ గ్రౌండ్ నందు, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగారు, జనసేన పార్టీ, ఆధ్వర్యములో చైర్మన్ సిఆర్ రాజన్ అధ్యక్షతన వన్నియ కుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమం జరిగినది. కూటమి ప్రభుత్వ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , భారతీయ జనతా పార్టీ నాయకులు పురందేశ్వరి ఆధ్వర్యములో వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు అందరికి సి.ఆర్. రాజన్ కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించి తమ అమూల్యమైన సందేశము పంచుకున్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన వన్నియకుల క్షత్రియ ఆత్మయ బంధువులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కార్పొరేషన్ ద్వారా వన్నియకుల క్షత్రియులకు ఏ విధమైనటువంటి సహాయ సహకారాలు అందించగలరు అని వివరించడం జరిగినది. కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన జనసేన పార్టీ నాయకులూ అయ్యంగారు బాలసుబ్రమణ్యం ప్రసంగిస్తు వన్నియకుల క్షత్రియులు అందరికీ కావలసిన విద్య, ఆర్థిక సహాయ సహకారాలు అందించబడతాయని తెలియజేయడం జరిగింది. తిరుపతి శాసన సభ్యులు అరణి శ్రీనివాస్ కి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ హరి ప్రసాద్ కి ధన్యవాదములు తెలిపి వన్నీయకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన డాక్టర్ సిఆర్ రాజన్ ని దృశ్శాలువ మరియు గజమాలతో సన్మానించడం జరిగినది. అదేవిధంగా కార్పొరేషన్ డైరెక్టర్లు గా నియమింపబడిన 15 మంది డైరెక్టర్లను సన్మానించి జ్ఞాపికలు ప్రధానం చేయడమైనది. ఇందుకు సహకరించిన ముత్యాలరెడ్డి పల్లి వన్నియకుల క్షత్రియ బంధుమిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసినారు.

నా గెలుపునకు వన్నె కుల క్షత్రియలే కీలకం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా తన గెలుపునకు వన్నె కుల క్షత్రియలే కీలకమని, శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మాతాత, నాన్న, నాకు సహకరించిన వన్నె కుల క్షత్రియులందరికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంకట సుధీర్‌రెడ్డి పాదాభివందనాలు చేశారు. ఆదివారం తిరుపతి లో ఏర్పాటు చేసిన వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ సమావేశానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, కూటమి అధినాయకుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సిఆర్ రాజన్ మా నాన్నకి అత్యంత సన్నిహితలు అని. వారికి చైర్మన్ పదవి ఇవ్వడం నా కు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి నలుగురికి డైరెక్టర్లుగా అవకాశం కలిపించడం సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ పేదవారికి అండగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ ప్రధాన నాయకులు టిడిపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో ధూర్జటి కళా ప్రాంగణంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆసక్తి గల కళాకారులు వచ్చే నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయంలో ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ధూర్జటి కళాప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల కళాకారులు దరఖాస్తులను పూర్తి వివరాలతో పాటు ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీని పొందుపరిచి... ముక్కంటి ఆలయ కార్యాలయానికి నేరుగా కానీ... లేదా పోస్టు ద్వారా కానీ... లేదా eo_srikalahasthi@yahoo.co.in యాహూ మెయిల్ ద్వారా శ్రీకాళహస్తీశ్వర కార్యనిర్వహణాధికారికి చేరే విధంగా పంపాలన్నారు. కాగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉచిత నృత్య ప్రదర్శన చేసే కళాకారులకు ప్రాముఖ్యత ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని కళాకారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జనవరి 10 నుండి ఫ్లెమింగో ఫెస్టివల్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ (పక్షుల పండగ) ను జనవరి 10, 11, 12 తేదీల్లో నిర్వహించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ సులూరుపేట లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఫ్లెమింగో ఫెస్టివల్ కు 6 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పక్షుల పండుగను జరపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఫెస్టివల్ కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. అధికారులందరూ ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తోడ్పడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, మాధవ నాయుడు, ఏజీ కిషోర్, తడ మండల టిడిపి నాయకులు బొమ్మన పలని, బొమ్మన శ్రీధర్, అలవల శీను తదితరులు పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్‌లో 28 బైకులు స్వాధీనం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని ఆవలకొండలో నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో ఎటువంటి రికార్డులు లేని 28 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఇన్చార్జి సిఐ శ్రీనివాసంతి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రికార్డులు లేని బైకులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. ఈమేరకు ఆదివారం తెల్లవారుజామున పోలీస్ సిబ్బందితో సీఐ కలిసి ఆవలకొండ గ్రామంలో కార్డెన్ సెర్చ్ చేసారు. ఈ సందర్భంగా సుమారు 50 వాహనాలను పరిశీలించగా అందులో 28 బైకులకు ఎటువంటి రికార్డులు లేని వాటిని గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్చార్జి సీఐ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలం కారణి మిట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్మమ్మ కుమారుడు కందేరి కార్తీక్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎం జి ఎం హాస్పిటల్ వారిచే ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కురుస్తున్న వర్షాల నేపథ్యం లో వాతావరణంలో కలిగిన ప్రభావం వల్ల పంచాయితీలో ప్రజలు ఎక్కువ విష జ్వరాలు, జలుబు,దగ్గు తో ఇబ్బంది పడడంతో, టిడిపి నాయకులు కందేరి కార్తీక్ నాయుడు ఎంజిఎమ్ హాస్పిటల్ వారిని సంప్రదించి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరడంతో తక్షణమే వారు కారణి మిట్ట గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ దినేష్, ఆర్థో ఫిజీషియన్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, పీడియాట్రీషియన్, డాక్టర్ శరవనన్ జనరల్ సర్జన్, మధు మేనేజర్, చరణ్ మరియు వారి సిబ్బందితో స్థానికుల ఆరోగ్య సమస్యలను వివరంగా తెలుసుకొని వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై విశ్వనాథ నాయుడు తుమ్మల కన్నయ్య నాయుడు స్థానిక టిడిపి నాయకులు మునికృష్ణమ నాయుడు, కుమార్, భాస్కర్, వెంకటయ్య, వీరాస్వామి, పండయ్య, రమణయ్య ఇతర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... అడిగిన వెంటనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎంజిఎం హాస్పిటల్స్ వారికి కార్తీక్ నాయుడు, మరియు గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు.

వెదురుకుప్పం వైకాపాలో అసమ్మతి సెగలు..?!

-మాజీ మండల అధ్యక్షుడు రాజీనామా కు సిద్ధం -షో రాజకీయాలతో ఇమడలేమన్న సీనియర్లు -కోవర్టులకు స్థానం లేదన్న మరో వర్గం.

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఎన్నికల అనంతరం వైకాపా పరాజయం పొందిన తర్వాత మండలంలో ఆపార్టీ నాయకులు స్తబ్దత ఉండిపోయారు. అయితే కీలకమైన నేతలు కూడా ముఖం చాటేయడం తో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం తప్పని పరిస్థితి నెలకొంది. దీంతో వెదురుకుప్పం వైకాపా లో అసమ్మతి సెగలు తప్పలేదని చెప్పొచ్చు. ఈ క్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గా వైకాపా ఆవిర్భావం నుంచి సుదీర్ఘ కాలం పనిచేసిన పేట ధనంజయ రెడ్డి, అతని భార్య నల్లవెంగనపల్లి వైకాపా ఎంపీటీసీ సభ్యులు సుజాత ఇద్దరూ రాజీనామా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే గతంలో కూడా సోషల్ మీడియా వేదికగా వీరి రాజీనామా తెరపైకి వచ్చింది. ప్రస్తుతానికి వైకాపా కు రాజీనామా చేస్తారా లేదా అని వేచిచూడాల్సిన పరిస్థితి. ఇదే విషయం పై అదే పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు మాట్లాడుతూ వెదురుకుప్పం లో వైకాపా పార్టీలో కోవర్టులకు స్థానం లేదని నిఖార్సయిన నాయకత్వం తో ముందుకెళ్తామని వివరించడం కొసమెరుపు. ఇదంతా పార్టీ లో వర్గవిభేదాలు తారాస్థాయికి చేరడం వల్లే పార్టీకి బీటలు వారుతున్నాయని పలువురు నాయకులు అంటున్నారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమాలు సామాన్య ప్రజలు, వైఎస్ అభిమానులు ఎంతో ఘనంగా, ఉత్సాహం ఏర్పాటు చేస్తే నాయకులమని చెప్పే వారు ఫోటో ఫోజులు ఇచ్చుకున్నారని నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకుడు ఎద్దేవా చెయ్యడం విశేషం. ఏదీ ఏమైనా వైకాపా నాయకులు మరికొందరు టిడిపి, జనసేన పార్టీ గూటికి చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో కొందరు కూటమి కండువాలు కప్పుకున్నారు. ఇప్పటికే వలసల పై మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, నియోజకవర్గ బాధ్యులు కృపాలక్ష్మి చర్చలు జరిపినట్లు తెలిసింది. వెదురుకుప్పంలో వైకాపా పార్టీ నాయకుల మధ్య ఉన్న అసమ్మతి కి చికిత్సలు చేసి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

దోమలు బాబోయ్ దోమలు అంధకారంలో ఆలత్తూరు

విశాలాంధ్ర-కార్వేటినగరం : వర్షం పడితే సిమెంటు రోడ్డు ను పల్లంగా వేయడం వల్ల చెరువుని తలపిస్తుందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆలతూరు గ్రామంలో వర్షం పడితే దోమలు అధికంగా ఉండడంతో చాలామంది ప్రజలు ఆసుపత్రి పాలై చికిత్స చేసుకుని వస్తున్నారు. రాత్రుల సమయంలో గ్రామంలో వీధిలైట్లు మండకపోవడంతో గ్రామం అంధకారంలో ఉందని, చుట్టూ ప్రక్కల చెరకు తోటను నరికి వేయడంతో పొలాల్లో ఉన్న పాములు గ్రామంలోకి రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీని గురించి పట్టించుకునే అధికారే కరువైనట్లుగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సిమెంటు రోడ్లో నీళ్లు నిల్వ లేకుండా చూడాలని, వీధిలైట్లు మండేలా చూడాలని గ్రామస్తులు అధికారులు కోరుతున్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగస్తులు ఉదయం 6 గంటల నుండి బారులు తీరారు భక్తాదులకు సౌకర్యంగా తీర్థప్రసాదాలు తాగునీరు అందరికీ అందేలా ఈవో ఏకాంబరం ఆలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మునిరాజా మంజునాథ్ సుధాకర్ రెడ్డి సురేంద్ర తాతయ్య సూపరెంటెంట్ రామనాథం మణి ప్రకాష్ విజయ్ కుమార్ రెడ్డి కృష్ణారెడ్డి చలపతి అర్చకులు గంగిరెడ్డి చంద్ర కృష్ణప్ప సుధాకర్ బాబు దాము హరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతి నృత్యోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీకృష్ణ నటరాజాలయం వారిచే మహతి ఆడిటోరియం నందు రెండు రోజులపాటు జరుగనున్న తిరుపతి నృత్యోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాట్యాచార్య కొండా రవి ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో మహతి ఆడిటోరియం నందు రెండు రోజులపాటు రెండవ భారత్ కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్ జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో 300 నుండి 400 మంది ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, విజయవాడ, చిత్తూరు నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శిరీష, చిన్నంగారి రమణ, పూకా విజయ్‌కుమార్, రాజశేఖర రెడ్డి, కురకాలవ సుధాకర్, పోకల అశోక్‌కుమార్ విచ్చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ షేక్ ఫరీద్‌బాబా, భానులకు మహారాజ పోషక అవార్డుల సత్కారం చేశారు.

వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలి

విశాలాంధ్ర -చిత్తూరు : జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ళ మురళీ డిమాండ్ చేశారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్లు టీడీపీతోనే ఉన్నారని, తమ సమస్యల్ని పరిష్కరించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఆర్థికంగా వెనుకబాటులో ఉన్న తమను పక్క రాష్ట్రాల్లో మాదిరిగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్ళేలా జిల్లాలో త్వరలోనే భారీ సభను నిర్వహిస్తామన్నారు. కుల వృత్తుల వారికి పనిముట్లు, యంత్రాలకు నిధులు మంజూరు చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందనీ విన్నవించారు. రాజకీయంగా కూడా తమకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు, నాయకులు రుద్రయ్య, కుసుమ, అయ్యప్ప, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గణితం శాస్త్రం సైన్స్ అండ్ టెక్నాలజీకి మూలస్తంభం

విశాలాంధ్ర-కార్వేటి నగరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో "జాతీయ గణిత దినోత్సవం" జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ గణితశాస్త్రం అన్ని శాస్త్రాలకు మూల స్తంభం వంటిదని, మానవ నాగరికత పురోగతికి గణితశాస్త్రం ఎంతగానో తోడ్పడిందని తెలియజేశారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను వివరించారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి డిసెంబర్ 22 తేదీని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని, 2012వ సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా రామానుజన్ సంఖ్య 1789 గురించి వివరించారు. గణితంలో నిష్ణాతులైతే ఏ శాస్త్రంలోనైనా రాణించగలరని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సీఎన్ లత, జోగి ప్రసాద్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు వాహనాలకు ఒకే నంబర్

విశాలాంధ్ర-కార్వేటినగరం : అందరికీ నమస్తే, ఈరోజు నేను నా సిబ్బందితో కలిసి కె నగర్ మండలం చిత్తూరు నుండి పుత్తూరు మెయిన్ రోడ్డులోని అమ్మపల్లి క్రాస్ వద్ద ఉదయం వాహన తనిఖీలు నిర్వహించాను, వాహనం తనిఖీ చేస్తున్న సమయంలో రెండు టాటా ఏస్ గూడ్స్ క్యారియర్ వాహనాలు మా వైపు వచ్చాయి, రెండు టాటా ఏసీఈ గూడ్స్ వాహనాలపై ఒకే రిజిస్ట్రేషన్ నంబర్ ఉంది. అప్పుడు నేను చెప్పిన రెండు టాటా ఏస్ గూడ్స్ వాహనాల యజమానిని విచారించగా అతని పేరు. హేమ కుమార్, ఈదువారి పల్లి గ్రామం, నగర్ మండలం, చిత్తూరు జిల్లా, అతను చెప్పాడు. ఒక వాహనం కోసం వాహన రికార్డులను కలిగి ఉండటం అంటే, టాటా ఏస్ గూడ్స్ క్యారియర్ బేరింగ్ రిజిస్ట్రేషన్ . నెం. -5035 మరియు అతని వద్ద మరొక గూడ్స్ వాహనం కోసం రికార్డులు లేవు. కాబట్టి, పోలీసులు చలాన్‌లను తప్పించు కోవడం కోసం, అతను రెండు వాహనాలకు రిజిస్ట్రేషన్ నంబర్. -5035ని ఫిక్స్ చేశాడు. తదుపరి చర్యలు తీసుకునేందుకు రెండు టాటా ఏస్‌గూడ్స్ వాహనాలను సేఫ్ కస్టడీ కోసం కే నగర్ పీఎస్‌కు తరలించారు.

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర - పుత్తూరు : భారతదేశ కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసిన గణితమేధావి శ్రీనివాస రామానుజన్ అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు. డిసెంబర్ 22వ తేదీ ప్రసిద్ధ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం. ఈరోజును ప్రతి ఏటా జాతీయ గణిత దినోత్సవం గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఈరోజు జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ గణితశాస్త్రం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, మానవ జీవితంలోని అనేక సమస్యలకు గణితశాస్త్రం పరిష్కారం చూపుతోందని అన్నారు. గణితం లేకపోతే ప్రపంచ పురోగతి లేదని, ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక రూపంలో గణితాన్ని వాడుతారు అని గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ గణిత శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ పి. గాయత్రి అన్నారు. జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పమాల వేసిన నివాళులు అర్పించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సభలో గణిత విభాగ అధ్యక్షులు డాక్టర్ పి గాయత్రి, మరియు డాక్టర్ సి. నరసింహారెడ్డి డాక్టర్ వసంత్, కే. యం. శివ, డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ ఎస్. షర్మిల, డాక్టర్ వెంకట కృష్ణయ్య, సావిత్రి, డాక్టర్ జి సురేష్ బాబు, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పుత్తూరు పట్టణం గేటు పుత్తూరు జండామాను

విశాలాంధ్ర-పుత్తూరు : నాగూరు ఖాదర్ వలీ గంధపు మహోత్సవ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ కార్యక్రమం నబీ మస్తాన్, ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి గాలి జీవరత్నంనాయుడు, ఎన్ ఎన్ ధనపాల్, బాబు నాయుడు, బి ఆర్ యుగంధర్, కేశవ ఆచారి, డిజి ధనపాల్, కేశవ, అశోక్, ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, కరీం భాయ్, సంసు, సాయి, హరి, సోము, యగుబాలు, జాబీర్, సలీమ్, అమీర్, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణం కోసం సర్వే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరం స్వామి ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్య శాశ్వతంగా పరిష్కరించాలనే ఆశయంతో స్వర్ణముఖినది ఒడ్డున నూతన రోడ్డు నిర్మాణం కోసం ఆదివారం సర్వే నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఇంజనీరింగ్ విభాగం, నీటి పారుదలశాఖ, రెవిన్యూ వారు కలసి ఈ సర్వే చేశారు. జలవినాయకస్వామి ఆలయ సమీపంలో గల భక్తకన్నప్ప వంతెన నుంచి వాటర్ వర్క్స్ కాలనీ వరకు స్వర్ణముఖినది ఒడ్డున సుమారు 1.5కి.మీ. పొడవున 40అడుగుల వెడల్పుతో ఈ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా ఎంచుకున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ముక్కంటి ఆలయ సమీపంలో సన్నిధివీధిలో చాలా వరకు ట్రాఫిక్ సమస్య తీరనుంది. ఈ రోడ్డును భవిష్యత్తులో లోబావి వరకు పొడిగించాలని ఆలయ అధికారులు భావిస్తున్నారు. కాగా రోడ్డు సర్వేలో ముక్కంటి ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, డీఈ శ్రీనివాసులురెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, నీటిపారుదలశాఖ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి బహుమతి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరిం చుకుని ప్రతియేటా జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా గణిత బోధన సామాగ్రి తయారీలో ఉపాధ్యాయుడు బహుమతి పొందారు. మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చేమూరి రవికి ఆదివారం బహుమతి ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్ మేథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రాజమండ్రిలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని పల్లమాల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేస్తున్న చేమూరు రవికి గణిత బోధనలో బోధనా సామాగ్రి తయారీలో ప్రథమ బహుమతిలో భాగంగా 2000 నగదును తూర్పు గోదావరి జిల్లా ఉపవిద్యాధికారి చేతులు మీదుగా అందుకున్నారు. గణితశాస్త్రానికి ఉన్న శక్తులను గణిత బోధనా విలువలు అంటాం.విద్యా విలువలు చాలా విశాలమైనవి. అవి ఒక దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని నిర్మితమవుతాయి. అలా నిర్మితమైన విద్యా విలువలు విద్యార్థి పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసాల వృద్ధికి తోడ్పడి అతడు సంఘంలో వ్యక్తిగా గుర్తింపు పొందడానికి ఉపయోగపడేలా మానవ జీవితానికి ముడిపడి ఉంటుందని గణితశాస్త్రం చెపుతున్నది.

సమస్యలు పరిష్కారం కోసమే కమిటీ సభలు

విద్యుత్ శాఖ డిఈ దేవ ఆశీర్వాదం

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో వున్న విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కారం కోసమే కమిటీ సభలు నిర్వహిస్తున్నట్లు డిఈ దేవ ఆశీర్వాదం, ఏఈ శంకరయ్యలు తెలిపారు. ఈ నెల 23,24 తేదీల్లో ఆయా సబ్ స్టేషన్ ల పరిధిలో సబ్ స్టేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలు చర్చించి పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని ఎన్ యం అగ్రహారం సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు చోటుచేసు కున్నాయి. పోలీసుల వివరాలు మేరకు అక్కరపాక గ్రామానికి చెందిన మదనం బేటి కిష్టయ్య బ్రతుకు జీవనం కోసం కూలి పనులకు వెళ్లి ఇంటికి తిరిగి స్కూటర్లో వస్తున్న సమయంలో చెన్నై నుండి నుండి నాయుడుపేట వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణయ్యకు తీవ్ర గాయాలు చోటుచేసు కున్నాయి. అనంతరం కృష్ణయ్యను చికిత్స నిమిత్తం స్వర్ణ టోల్ ప్లాజా అంబులెన్స్ లో నాయుడుపేట లోని ప్రైవేట్ హాస్పిటలకు తరలించారు. అనంతరం ఎస్సై అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుంది

విద్యార్థులకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సూచన

విశాలాంధ్ర-పుత్తూరు : క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని నగరి నియోజకవర్గ. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విద్యార్థులకు తెలిపారు. ఆదివారం పుత్తూరు ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల ఖో ఖో ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగారు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సాహించడానికి క్రీడలలో వున్న క్రీడా కోటాను.రెండు నుండి మూడు శాతానికి పెంచి క్రీడాకారులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సూచించారు. క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా మన ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి ప్రోత్సాహాలు ప్రకటించారని తెలిపారు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చాలని కృత నిశ్చయంతో ఉన్నారని కొనియాడారు. అనంతరం ఖో ఖో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరామయ్య, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, అబ్జర్వర్ ఈశ్వర్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అరణియార్ ఆధునికీకరణకు కృషి చేస్తాం:కోనేటి ఆదిమూలం

ఎమ్మెల్యేకి ఆయకట్టు సంఘం నూతన కార్యవర్గం సన్మానం

విశాలాంధ్ర -పిచ్చాటూరు :జిల్లాలో అతిపెద్ద మధ్యతరహా ప్రాజెక్టు అయిన పిచ్చాటూరు అరణియార్ ఆయకట్ట సంఘం చైర్మన్ గా రవి రెడ్డి ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ని ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయకట్టు సంఘం ఘనంగా సన్మానించింది.ఆదివారం నారాయణవనంలోని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగృహం వద్దకు కొత్తగా ఎన్నికైన అరణియార్ ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి, మండలానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డిలతో కలిసి ఆయకట్ట సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చేరుకున్నారు. శనివారం సాయంత్రం ఉత్కంఠంగా సాగిన ఎన్నికల్లో అరణియార్ ప్రాజెక్టు చైర్మన్ గా రవి రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ కృష్ణలు ఎన్నిక కావడం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి సమక్షంలో కొత్తగా ఎన్నికైన అరణియార్ ఆయకట్టు సంఘం కార్యవర్గం ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే తుడా నిధులు రూ. 1.85 కోట్లతో ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జైకా నిధులు రూ.35 కోట్లతో జరిగే అరణియార్ ఆధునికీకరణ పనులు ప్రస్తుతం నిలిచి పోయి ఉండడాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ వాటిని త్వరలో ప్రారంభించ డానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయకట్ట సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు వాసు రెడ్డి, పద్దు రాజు, జయచంద్ర నాయుడు, బుజ్జి నాయుడు, శ్రీనివాసన్, చిన్నా, బలరాం రెడ్డి, ఢిల్లీ బాబు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పుత్తూరు :నారాయణవనం మండలం పాలమంగళం గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిఐటియు జిల్లా నాయకులు మునిరాజు తెలిపారు.ఆదివారం నాడు పాలమంగళం లో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశానికి ముని శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి కెవిబిపురం, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ కు సమగ్ర చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నిక పాలమంగళం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా ఆర్ ముని శంకర్, అధ్యక్షులుగా వేలాయుధం, కార్యదర్శిగా ఆరుముగం, కోశాధికారిగా మునిరత్నం, కమిటీ సభ్యులుగా చల్ల దొర్రై, సుబ్రహ్మణ్యం, నారాయణ, రవి, వరదయ్య ,రామచంద్ర, మునేంద్ర, లు కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రాంతీయ కార్యదర్శి నాగాపురం నాగరాజు తెలిపారు.

ఏడు మద్యం బాటిళ్లు స్వాధీనం

: వ్యక్తిపై కేసు నమోదు.

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఏడు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసునమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి హరిజనవాడలో ఆదివారం చోటు చేసుకుంది. ఏ.ఎస్.ఐ ఎళుమలైరెడ్డి కథనం మేరకు వివరాలిలా.. మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి దళితవాడకు చెందిన ఆరుముగం అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచార మేరకు సిబ్బందితో మఫ్టీలో ఆరుముగం నిర్వహిస్తున్న చిల్లర అంగడిపై దాడులు నిర్వహించగా గుర్తించిన అతను పారిపోవడంతో అతని వద్ద ఉన్న 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైన అక్రమ మద్యం. సారా తయారీలు, అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైన తమ ఇంటిల్లో జరిగే శుభకార్యాల పేరుతో మద్యం బాటిళ్లు తెచ్చి అధిక ధరలకు అమ్మిన చతరీత్యా నేరమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ధ్యానం సర్వరోగ నివారిణి

ధ్యానగురువు మునిబాబు

విశాలాంధ్ర పుత్తూరు : శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ ధ్యానాలయం, విద్యానగర్, పుత్తూరు నందు జరిగిన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కాళహస్తి నుండి విచ్చేసిన ధ్యానగురువు శ్రీ మునిబాబు ప్రసంగిస్తూ, ధ్యానం ప్రతిఒక్కరి జీవితంలోభాగం కావాలని, ధ్యానం ద్వారా పొందిన ఆత్మజ్ఞానంతో విశ్లేషణా శక్తి పెరిగి తద్వారా ఓర్పు, నేర్పు, సహనం, సన్మార్గం వివేచన మొదలగు మంచి గుణములు అలవడతాయని, జీవనశైలిలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విలువలతోకూడిన కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుందని సూచించారు. విద్యార్థులు, యువకులు, పెద్దలు అందరూ ధ్యానమార్గం అనుసరించాలని తెలిపారు. ధ్యానం యొక్క ఆవశ్యకతను గుర్తించి ఐక్యరాజ్య సమితి 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించడం భారత దేశం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం వినాయకుని ఆలయం చుట్టూ నాటిన, 27 నక్షత్రాలకు సంబంధించిన 27 రకాల మొక్కల వనాన్ని ప్రారంభించారు.

యథేచ్ఛగా ఎర్ర మట్టి అక్రమ రవాణా

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో ఎర్ర మట్టి యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అడిగే అధికారి కరువయ్యారు. తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి, కల్లిపూడి, తంగేళ్లపాలెం ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ ఎర్ర మట్టిని ఈ అక్రమార్కులు తీసుకెళ్తున్నారు. ఎక్కడకవేటరుతో తవ్వి భారీ టిప్పర్ల సాయంతో ప్రైవేటు లే-అవుట్లు, పరిశ్రమలు, ప్లాట్ల యజమానులకు విక్రయిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత నెల 22వ తేదీన తెలుగుగంగ జేఈ అనిత కల్లిపూడి వద్దనున్న తెలుగు గంగ కాలువ వెంబడి మట్టి తవ్వకాలు చేస్తున్నారని రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అయినా అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది. దీంతో ఎర్ర దొంగలు రెచ్చిపోతూ మట్టిని కొల్లగొడుతూ జేబులు నింపేసుకుంటున్నారు. ఇదంతా విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగానికి తెలిసినా... రాజకీయ ఒత్తిళ్లతో నిద్ర నటిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎర్ర మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముక్కంటి సేవలో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ మిత్రబృందంతో కలిసి ఆదివారం ఆలయానికి విచ్చేశారు వీరికి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టత్తూరు బాలాజీ రెడ్డి, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు ఖాదర్ ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. స్వామి అమ్మవార్ల దర్శన అనంతరం మృత్యుంజయ సన్నిధి వద్ద వేద పండితులు ఆశీర్వచనం అందించగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను బాలాజీ రెడ్డి ఖాదర్ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ బోస్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాహుల్ బోస్ ను నియమించారు. ఆ మేరకు ఆదివారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను జిల్లా పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు అందించారు. ఈ సందర్భంగా రాహుల్ బోస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రేణిగుంట మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

పాఠశాల ఆయమ్మల వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయమ్మలకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటియుసి నేతలు డిమాండ్ చేశారు. ఆదివారంప్రభుత్వ పాఠశాల ఆయమ్మల వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ సమావేశం బంగారుపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో ప్రతిభ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల ఆయమ్మల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. జయ కుమారి ఏఐటియుసి జిల్లా గౌరవఅధ్యక్షులు ఎస్.నాగరాజు, ఏఐటియుసి చిత్తూరు నియోజకవర్గం కార్యదర్శి దాసరి చంద్ర లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అంటురోగాల బారిన పడకుండా బాత్రూంలను శుభ్రం చేసి, పాఠశాల గదులను పరిశుభ్రం చేసి మాపు వేసి పరిశుభ్రంగా ఉంచుతున్న ఆయమ్మ లకు 6 నెలలు జీతాలు మంజూరు చేయకుండా పస్తులతో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తీ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఆయమ్మ లకు ఇవ్వవలసిన 6 నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆందోళన చేయవలసిన వస్తుందని హెచ్చరించారు ప్రభుత్వం జీవో 108 ప్రకారం 11,500 రూపాయలు చెల్లించాలని, ఆయమ్మ లకు గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, యూనిఫారం, సోపు, ఫినాయిల్, గ్లౌజు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, భయపెట్టి రాజకీయ ఒత్తిడికి లొంగి పని నుండి నిలిపి వేసిన పుంగోడి, కళావతి కార్మికులను చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పి.రఘు, నాయకులు జి.ప్రతిభ, పి.వనిత, కే.భారతి, కే.గీత, ఎం.కళ్యాణి, జి.వేదవతి, ఏ.లక్ష్మి, సిద్ధమ్మ, ఏ.శశికళ, టి.నిర్మల, పి.రీనా, జి.చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గరుడాద్రి నగర్‌లో ఉప విచారణ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే సామాన్య భక్తులు తిరుమలలో సులభంగా వసతి పొందేలా చర్యలు చేపట్టినట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలియజేశారు. ఆదివారం తిరుమలలోని గరుడాద్రి నగర్ కాటేజీ వద్ద ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాన్ని అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్యతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా తిరుమలలోని అన్ని వసతి గదులు, విశ్రాంతి గృహాలు వద్ద సర్వే నిర్వహించి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తిరుమలలోని 42 ఉప విచారణ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ గదుల కరెంట్ బుకింగ్ లో కేంద్రీయ విచారణ కార్యాలయంపై అధిక భారం పడుతుండటంతో గదుల కేటాయింపు ప్రక్రియను వికేంద్రీకరించినట్లు చెప్పారు. ఉప విచారణ కార్యాలయాల వద్ద గదులు పొందడం, ఖాళీ చేయడం సులభతరమవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ గౌతమి, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేణిగుంట విమానాశ్రయంలో కొలుసు పార్థసారథికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీరాములు మొదలగు అధికారులు పాల్గొన్నారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం: నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రైతులకు కోసం ఏర్పాటు చేసిన సుజల వాటర్ ప్లాంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పం కు ప్రతి మూడు నెలలకు ఒకసారి పర్యటన నిమిత్తం వచ్చిన నారా భువనేశ్వరి ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో గతంలో ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కుప్పం నుండే త్వరలో ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డి మాట్లాడుతూ 2016 సంవత్సరం లో ప్రారంభమైన వి. కోట వ్యవసాయ మార్కెట్ 2019 కే మూడు కోట్ల రూపాయల తో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందన్నారు. ఈ వ్యవసాయ మార్కెట్ కు అనుబంధంగా కోల్డ్ స్టోరేజ్ కోసం శంకుస్థాపన జరిగినా ప్రభుత్వం మారడంతో కోల్డ్ స్టోరేజ్ పనులు ఆగిపోయాయని ప్రస్తుతం ఇదే మార్కెట్ కు అనుబంధం గా మామిడి కాయలమార్కెట్ కూడా తోడవ్వడం జరిగిందని ప్రస్తుతం మళ్లీ తెలుగుదేశం పార్టీ రావడంతో త్వరలో మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ధీరజ్, నాయకులు మురుగేష్, లక్ష్మణ్, ముకుంద నాయుడు, సతీష్, అమర, తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.